

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 23, సెప్టెంబర్ 2024 పేజీలు: 04

## సాధారణ మహిళగా వెళ్లి మార్కెట్‌లో

# కూరగాయలు కొన్న ఝాన్సీరెడ్డి..



రాయపర్తి/నేటి ఫోకస్ న్యూస్–సెప్టెంబర్ 22:

రాయపర్తి మండలం, కొత్తూరు గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న కూరగాయల మార్కెట్లోకి పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సాధారణ మహిళగా మార్కెట్లోకి వెళ్లి కూరగాయలు కొనీ, చిరు వ్యాపారుల సమస్యలు, అక్కడ ఉంటున్న రైతుల సౌకర్యాలు, వారికి కావలసిన మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి వారితో మాట్లాడుతూ మీ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తా అంటూ ఝాన్సీ రెడ్డి హామీ ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఒక సాధారణమైన మహిళగా వచ్చి కూరగాయలు కొనడం, అందరి దృష్టిని ఆకర్షించిందని, పలువురు విశ్లేషకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- తొర్రూరు ఎస్సై ఉపేందర్

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 22:

కళాశాలలో చదువుకుంటున్న యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తొర్రూరు ఎస్సై ఉపేందర్ అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం సమత జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ మిగతా 2లో..

# రాష్ట్ర చైతన్య సభ విజయవంతం చేద్దాం

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ప్రధాన కార్యదర్శి డేవిడ్..

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 22:

తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ సెప్టెంబర్ 27 శుక్రవారం రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోవు జాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి డ్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని దళిత జర్నలిస్టులకు

### చేయి చేయి కలుపుదాం.. దళిత జర్నలిస్టులందరం ఏకమవుదాం..

అభయస్థం పథకం కింద 12 లక్షలు ఇవ్వాలని ప్రతి జిల్లాకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని పత్రిక నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని ప్రతి దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ మిగతా 2లో..



